## గ్యారేజీ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**జమ్మలమడుగు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు డిపోలో ట్రాఫిక్ మరియు గ్యారేజీ నందు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్‌పీవీ ప్రవీణ్, అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మ, గ్యారేజీ ఏఎంఎఫ్ కంబగిరి స్వామితో బుధవారం సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి మెమొరాండం అందజేసినట్లు తెలిపారు. ఈ చర్చలలో డిపో కార్యదర్శి ఎంజీసీఓ రెడ్డి, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ రవిబాబు, సీసీఎస్ డిలికేట్ కాంతయ్య, రీజినల్ కమిటీ శ్రీను, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎం వలీ, రామచంద్రుడు, సత్యంరెడ్డి, రాయుడు పాల్గొన్నారు.

## మెప్మాలో మితిమీరుతున్న అవినీతి అక్రమాలు

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయంలో మెప్మా శాఖ అధికారి మితిమీరిన అవినీతి గ్రామాలకు పాల్పడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు ముని రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత పీఏ స్వామి అండతో మెప్మాలో అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మెప్మా పరిధిలో సుమారు 30వేల మంది డ్వాక్రా సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మెప్మా మైస్టోర్ యాప్ ద్వారా టీఈ మహాలక్ష్మి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రొద్దుటూరులోని సంస్థతో ఒప్పందం చేసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రజలకు ఎక్కువ ధరకు అంటగడుతున్నారన్నారు. ఉదాహరణకు 30 ఇంటు 60 సైజు గల టవాల్ ధర అమ్మకం దారుణి వద్ద రూ.55 మాత్రమే ఉందని, యాప్ ద్వారా రూ.110లకు కొనుగోలు చేయిస్తున్నారన్నారు. వాస్తవానికి ఇలాంటి సామాగ్రి అవసరమైతే మున్సిపాలిటీనే సమకూరుస్తుందన్నారు. తన మాట వినని ఆర్పీలను టీఈ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. మెప్మా కుంభకోణంలో సుమారు టీఈ రూ.20లక్షల వరకు అక్రమంగా సంపాదించినట్లు తెలిసిందని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, పాతకోట మునివంశీధర్రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ద్వార్శల గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరుకు చెందిన రాష్ట్ర మహిళా మోర్చా నాయకులు సివి జయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జంగింటి సుబ్బారెడ్డి బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీరాములపేట లోని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సి.వి.జయలక్ష్మి నివాసం వద్ద కేక్ కటింగ్ మరియు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పుష్పాల శ్రీనాథరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు వంకదారి నరేంద్ర, పాలెం కిరణ్, నాయకులు కుమారి, అడ్వకేట్ సంజీవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ

**వేంపల్లి: సెప్టెంబర్ 17 (ప్రభాత వార్త):**



ప్రపంచం మెచ్చిన నాయకుడు దేశ ప్రధాని నరేంద్రమోడీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో గల అమ్మ అనాధ ఆశ్రమంలో బిజెపి జనసేన నాయకులు కేక్ కట్ చేసి, మొక్కలు నాటి, అన్న వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ బాధ్యతలు తీసుకున్న తర్వాత అంత్యోదయ స్ఫూర్తి తో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ యువ మోర్చా నాయకులు సునీల్, చంద్ర రవి,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముద్ది శివకృష్ణ జనసేన అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ హరీష్ శ్యామ్ దేవా నాగేంద్ర చినరాయుడు మల్లికార్జున ఆశ్రమనిర్వాహకుడు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలో చేరిక

**పులివెందుల ,సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:**

పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో టీడీపీకి షాక్ తగిలింది. వేముల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 12 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరారు. మండల ఇన్చార్జి నాగేళ్ల సాంబశివా రెడ్డి, జెడ్పిటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత వైకాపా పాలనలోనే మేలు జరిగింది అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వలన ఈ ప్రాంతం బాగా అభివృద్ధి జరిగింది అని వైసీపీ పాలనలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి బాగా జరిగిందని, రాబోయే కాలంలో ఇంకా బాగా అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చలపతి, నాగప్ప, గంగాధర పాల్గొన్నారు.

## అయ్యప్పను దర్శించుకున్న విద్యుత్ శాఖ అధికారులు

**ఖాజీపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**



ఖాజీపేట నందు వెలసిన హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయాన్ని విద్యుత్ శాఖ అధికారులు సందర్శించారు. జమ్మలమడుగు ఏడీఈ రాజగోపాల్, ఎర్రగుంట్ల ఏడీఈ కిరణ్ కుమార్, ప్రొద్దుటూరు నార్త్ ఏఈ జబ్బార్ లు బుధవారం స్థానిక అయ్యప్పస్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి పూజాదికాలు నిర్వహించారు. తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పి.వి కృష్ణారెడ్డి, ప్రధాన గురుస్వామి ఉండేల రాఘవరెడ్డి, గురుస్వామి శేఖరాచారి, ఆలయ పూజారి రాజశేఖర స్వామి, ఆలయ కమిటీ సభ్యులు వంటమాస్టార్ కోటంగురువాయపల్లి సుబ్బిరెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, అను సెల్ పాయింట్ నాగేశ్వర రెడ్డి, చెంద్రాయుడు మరియు లైన్ మేన్ కుమ్మితి వెంకట సుబ్బారెడ్డిలు అధికారులకు శాలువాలతో, పూలమాలలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్ , సుంకేసుల డి.బి వెంకటసుబ్బారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మూలే శ్రీనాథ రెడ్డి, లైన్ మేన్ కె.వి. సుబ్బారెడ్డి, కొంగాని హరీష్ యాదవ్, సుబ్బు, బాలు, నరేంద్ర , రవి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**చిట్వేలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**



మండల తాసిల్దార్ కార్యాలయాన్ని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మండల తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖాధికారి, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భూముల రీసర్వే,ఈపంట నమోదు,స్వామిత్వ గృహ శాశ్వత హక్కు తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తిచేసే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో స్పందన, ఎంపీడీవో శ్రీనివాసులు, డిటి రామ్మోహన్, సర్వేయర్ త్యాగ రాజు,ఎంఏఓ సుధాకర్, ఎంహెచ్ఓ లోకేష్, గ్రామ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందిస్తోంది

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త**



ప్రకాష్ ఆగ్రో సంస్థ వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ తో అందిస్తోందని ప్రకాష్ ఆగ్రో సంస్థ ప్రతినిధులు గురు భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తెలిపారు. స్థానిక మైదుకూరు రోడ్డులో డి మార్ట్‌కు ఎదురుగా ప్రకాష్ ఆగ్రో వ్యవసాయ పనిముట్ల షోరూమ్ ని బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను వారు సందర్శించారు. కాగా ప్రకాష్ ఆగ్రో సంస్థ ప్రతినిధులు గురు భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శక్తిమాన్ ట్రాక్టర్ల షోరూం ప్రతినిధులు రవి మాథూర్, సందీప్ నాయర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేయడం ఆనందకరమన్నారు. తమ ప్రకాష్ ఆగ్రో సంస్థ గత 26 సంవత్సరాల నుండి రైతులకు కావాల్సిన వ్యవసాయ పనిముట్లను అందిస్తూ, వారి ఆదరాభిమానాలతో ఈ స్థాయిలో వుందని వివరించారు. ప్రకాష్ ఆగ్రో సంస్థ రైతులకు నమ్మకమైన సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, బచ్చల ప్రతాప్, కొర్రపాడు సుధాకర్ రెడ్డి, ప్రకాష్ ఆగ్రో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు బయనపల్లె సుబ్బారెడ్డి తండ్రి మృతి

**బద్వేలు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



బయనపల్లె గ్రామ నివాసి మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డికి(85) బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అస్వస్థత ఏర్పడింది, వైద్య చికిత్సలు పొందుతూ బుధవారం తెల్లవారుజామున చివరి శ్వాస వదిలి పరమేశ్వరంలో ఐక్యమయ్యారు,ఈ మేరకు బద్వేలు నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మృతుని కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, బోవిల్ల వారి పల్లె సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్సింహులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవం

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**



ఈనెల 17 నుంచి అక్టోబరు 16 వరకు 8వ రాష్ట్రీయ పోషకాహార మాసోత్సవం నెరోజుల పాటు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం పెండ్లిమర్రి మండలంలోని చెర్లోపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు మరియు బాలింతలు తల్లులకు పౌష్టికాహారం ఏ విధంగా తీసుకోవాలి అలాగే పిల్లలకు ఆహార అలవాట్లు ఏ విధంగా చేయాలి, వారికి ఎలాంటి ఆహారం తినిపించాలి తదితర విషయాలను సూపర్‌వైజర్ కల్పన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కల్పనతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## వీధులు, కాలువలు శుభ్రం చేయించిన ఎంపీడీవో

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

నందిమండలం గ్రామ పంచాయతీ నందు బుధవారం మెయిన్ రోడ్డుపై ఉన్న వర్షం నీటిని జేసీబీ ద్వారా శుభ్రం చేయడం జరిగింది. అలాగే వీధుల్లో కంప చెట్లు ఉంటే వాటిని తొలగించడం జరిగింది. కాలువలు శుభ్రం చేయించినట్లు ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పనులను దగ్గరుండి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు కొనసాగించడంలో నిరక్ష్యం తగదు

**పీలేరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



సూపర్ సెక్స్ పథకాలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3000 మహిళలకు 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు నెలనెలా రూ.1500 ఇస్తానని ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టాక నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఆడబిడ్డలకు 1500 ఇస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు నాయుడు ఆ పథకాలు కొనసాగించకపోవడం చాలా దారుణమైన విషయమని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి వెంటనే కూటమి ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అన్యాయం చేస్తే ఆ పేద ప్రజల బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాను.

## ఆటో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులను విస్మరించింది. వాహనం మిత్ర పథకానికి లేని నిబంధనలు పెట్టారు. ఎఫ్ సి, ఇన్సూరెన్స్, టాక్స్ లు కట్టాలంటున్నారు. వాహనాల ఫిట్నెస్ కోసం వెళ్లిన ప్రతిసారి చాలానాలు వసూలు చేస్తున్నారని వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, కడప నగర అధ్యక్షుడు నాగరాజు, సుదర్శన్ లు మండిపడ్డారు. బుధవారం కడప వైసిపి కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ జగన్ పాలనలో ఆటో కార్మికుల కోసం వాహన మిత్ర పథకం ద్వారా రూ.10 వేలు అందించారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏ ఏడాదిన్నర గడుస్తున్నా ఆటో కార్మికులను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు లేని నిబంధనలకు పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆటో కార్మికులకు ఇబ్బందులకు పెడితే పోరాటాలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రక్తదానం

**మదనపల్లె క్రైమ్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త.**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, సేవ పక్వాడ్ జిల్లా కన్వీనర్ ఎల్లంపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం జిల్లా ఆసుపత్రి రక్తదాన కేంద్రం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ రక్తదానం చేశారు. అనంతరం సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని నేటి నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా ఆసుపత్రిలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేసామన్నారు. ప్రధానమంత్రికి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో 75 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగిందన్నారు. రేపటి నుంచి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, స్వచ్ఛభారత్, తల్లికి వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రక్తదానం చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలను సాయి లోకేష్, ఎల్లంపల్లి ప్రశాంత్ లో అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బండి ఆనంద్, కిరణ్, కోసూరి భవాని, కోసూరి కిరణ్, వరదారెడ్డి నారదరెడ్డి, పిల్ల స్వామి నాయక్, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించాలని నిరసన

**వాల్మీకిపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే నేటి నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని స్పష్టం చేస్తూ పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు బుధవారం పంచాయతీ ఈవో రవీంద్రనాథ్కు సెమినోస్ ( సమ్మెనోటీసు) ఇచ్చారు. అంతకు మునుపు పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటి వరకు పంచాయతీ కార్మికుల నుంచి పీఎఫ్ను అధికారులు వసూలు చేస్తూ ఇప్పటి వరకు పీఎఫ్ ఆఫీసుకు ఇంత వరకు జమచేయకపోవడం బాధకరమన్నారు. ఫీఎఫ్ డబ్బులు జమచేయకుండా పంచాయతీ కార్మికుల నుంచి వెట్టిచాకరి చేపిస్తున్నారని ఆరోపించారు తక్షణమే పీఎఫ్ జమతో పాటు కార్మికుల డిమాండ్లను పరిష్కరించపోతే సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు, బీవీ.రమణ, వెంకటేశు, చంద్రమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో స్వచ్ఛభారత్..

**సుండుపల్లె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రాయవరం పంచాయతీ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం జరిగిందని బి జె పి మండల అధ్యక్షుడు రమణ తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయన కొన్ని కోట్ల మంది భారతీయుల గుండె చప్పుడునవ భారత నిర్మాణానికి పూనుకున్న మరో విశ్వకర్మ అంశం, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న స్వచ్ఛమైన మోదీజి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు, రాయవరం బూత్ అధ్యక్షులు భవానీ ప్రసాద్, మునీయ్య, ఉపాధ్యక్షులు పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి నాగ శంకర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణి పరిశీలించిన ఏవో , ఎస్సై

**వీరపునాయునిపల్లె, సెప్టెంబర్ 17, ప్రభత వార్త:**



మండలంలోని బుధవారం మనగ్రోమోర్ సెంటర్ ద్వారా రైతులకు 9.9 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసారు. యూరియా పంపిణిని ఎస్సై మంజునాథ్, మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబుతో కలిసి పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కాలానికి గాను రైతు సేవా కేంద్రాల ద్వారా 79.2 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేశామని, ప్రైవేట్ డీలర్ల ద్వారా 79.2 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేశామని తెలిపారు, మండలంలో యూరియా కొరత ఏమాత్రం లేదని, మోతదుకు మించి యూరియా వాడారాదనీ, భూసారా పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని తెలిపారు. ఎస్సై మంజు నాథ్ మాట్లాడుతూ యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకొంటామని, మండలంలోని రైతులు మాత్రమే ఇక్కడ దుకాణాలలో కొనుగోలు చేయాలని కోరారు.

## మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం

**గాలివీడు, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త):**



మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనమవుతాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక రవిచంద్ర సీబీఎస్ఈ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, కాలేజీలో డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగంతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలు, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, కష్టపడి చదువుకుని మంచి మార్కులతో పాసై తల్లి దండ్రులకు, గురువులకు గౌరవం తెచ్చేలా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షింటో ఇమ్మనుయల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ సభ్యులుగా గడ్డం లక్ష్మీపతి

**రామసముద్రం,సెప్టెంబర్17 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం, చెంబకూరు గ్రామపంచాయతీ,దిన్నిమీద హరిజనవాడ గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మీపతి( రామసముద్రం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ) మదనపల్లి టమోటా మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో లక్ష్మీపతి క్రియాశీలకంగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాంకు, రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరికి, జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో

**రామసముద్రం, సెప్టెంబర్17 ప్రభాతవార్త**



మండలంలోని చొక్కాండ్లపల్లి గ్రామ పంచాయతీని బుధవారం ఎంపీడీవో గపూర్ సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి భానుమూర్తి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలని అధికారులకు తెలియజేశారు. అలాగే వాహనమిత్ర పథకం కింద ప్రతి సంవత్సరం 15000 రూపాయల ఆర్థిక సహాయం కొరకు అర్హత ఉన్న ఆటో,ట్యాక్సీ డ్రైవర్లు ఆయా సంబంధిత గ్రామ సచివాలయాల్లో17నుంచి 19వరకు సరైన పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని, 24న అర్హుల జాబితాను విడుదల చేస్తామని తెలియ జేశారు.

## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్

**నిమ్మనపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మహిళలు, చిన్న పిల్లలు, ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని వైద్యాధికారి రమేష్ బాబు బుధవారం పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిమ్మనపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఆయన స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ రోజు మొదలుకొని దాదాపు అన్ని ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ లు అన్నింటిల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని మహిళలు అందరూ పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ ప్రత్యుష, సూపర్వైజర్స్, సి.హెచ్. ఓలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

**మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



వాల్మీకి జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు విన్నవించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ముత్తరాశి హరిక్రిష్ణ, జిల్లా అధ్యక్షులు దేవరింటి సుధాకర్, గౌరవ అధ్యక్షులు చిప్పిలి చెంద్రాయప్పలు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టిగా చేర్చుతామంటూ తెలుగు దేశం ప్రభుత్వం గతంలో ఎన్నోసార్లు వాగ్దానం చేసిందన్నారు. రాష్ట్రంలో జిల్లాల విభాజన భాగంగా వాల్మీకి మహర్షి జిల్లాగా నామకరణం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయకుమార్, మిద్దింటి రవికిషోర్, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మెన్, డైరెక్టర్లకు సన్మానం

**మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



మదనపల్లె మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు, డైరెక్టర్లు సిటిఎం నరసింహులు, సుబ్రమణ్యం రెడ్డి, ప్రమీళ, మున్నానాయక్‌లను బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్‌యార్డు అభివృద్ధి కోసం ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్, డైరెక్టర్లను నియామకం చేసిందన్నారు. అన్ని వర్గాల వారికి మార్కెట్‌యార్డు పదవుల్లో సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను నూతనంగా నియామకమైన డైరెక్టర్లు, వైస్‌ఛైర్మెన్‌లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిటిఎం నరసింహులు, సుబ్రమణ్యంరెడ్డి, ప్రమీల, మున్నానాయక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరియార్ జయంతి వేడుకలు

**మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

ద్రావిడ ఉద్యమ నిర్మాత, స్వతంత్ర్య సమరయోధులు ఈవి పెరియార్ రామస్వామినాయకర్ 146వ జయంతి బుధవారం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్‌లో ఘనంగా జరిగింది. బహుజన యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ పెరియార్ సాంఘీక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడిన వ్యక్తి అన్నారు. పెరియార్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు జిలానిబాష, నాగరాజు, శశికుమార్, హరికుమార్, మౌలానా, కార్తీక్, శ్రీనాథ్, శ్రీనివాసులు, జగదీష్, మౌళా పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌తో రేషన్‌కార్డులు పంపిణీ

**కురబలకోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్‌కార్డులు డీలర్లు సజావుగా పంపిణీ చేయాలని కురబలకోట మండల తహశీల్దార్ దనాంజనేయులు అన్నారు. బుధవారం స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీపై డీలర్లకు తహశీల్దార్ కార్యాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 30చౌకదుకాణాలకు కలసి 13087కార్డులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. డీలర్లు మొదట తహశీల్దార్ లాగిన్ నుంచి డీలర్ లాగిన్‌కు క్యూఆర్ కోడ్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డులు, పాత రేషన్‌కార్డులు, సంబంధింత కార్డు దారులకు అందజేసిన అనంతరం బయోమెట్రిక్ ఓటిపి ద్వారా బయోమెట్రిక్ తీసుకోవాలని ఆయన తెలిపారు. డీలర్లు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేసే సమయంలో ఏదైనా సమస్యలు వస్తే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఎస్ డిటి చాణిక్య, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## సాంఘిక విప్లవ యోధుడు తంద్రై పెరియార్

**పీలేరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



తంద్రై పెరియార్ 146 వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక భాస్ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి బాస్ నాయకులతో కలిసి ..అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ.. అసత్యాల పేరుతో మూఢనమ్మకాలను వ్యతిరేకించి బ్రాహ్మణ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన పెరియార్ అని వీరు కొనియాడారు. పెరియార్ ఆశ సాధన కోసం మనం కృషి చేసినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పల్లె పోగు హరినాధ, గుండ్లూరి రవీంద్ర, ముల్లంగి గురవయ్య, సాదు రామానుజులు, సురేష్, నవీన్, సాయికుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు

**నిమ్మనపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా, బిజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, టిడిపి జనసేన పార్టీల నాయకులతో కలిసి పటాకులు పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు ఎన్నో వచ్చాయని గుర్తు చేశారు. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని ఆనందించారు.

## సచివాలయ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త :**



ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవోస్ భవన్ నందు బుధవారం ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవో తాలూకా ప్రెసిడెంట్, ఏపీ జిడబ్ల్యు ఎస్ఈఎఫ్ ప్రొద్దుటూరు గౌరవ అధ్యక్షుడు ప్రెసిడెంట్ కే.జె రఘు రామి రెడ్డ, ఎన్జీవో సెక్రెటరీ రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో సంచివలయం ఉద్యోగుల ప్రొద్దుటూరు ఏపీ జీఎస్ఎఫ్ కమిట్ ఏర్పడింది. ఈ కమిటీ సంచివాలయం ఉద్యోగల సమస్యల మీద పోరాటం చేస్తుంది ప్రెసిడెంట్ తెలిపారు.. ఈ కమిటీ ప్రెసిడెంట్గా కటారి పీరయ్య, సెక్రటరీగా కాటం ఓంకార, వెంకట నారాయణ,సునీత, రాజ్య లక్ష్మీ ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రఘురామి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కలిసి పని చేయాలని చెప్పారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు విద్య సాగర్ ద్వారా మాత్రమే ఉద్యోగులకు రావలసిన పిఆర్సి,ఐఆర్ సాధించుకుంటామని చెప్పారు.అందరూ ఈ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన జిడబ్ల్యు ఎస్సిఎఫ్ కడప జిల్లా ప్రెసిడెంట్ హీరామీయ్య , వైస్ ప్రెసిడెంట్ తోళ్ల కిరణ్ , నాగార్జున, ప్రభంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## సేఫ్టీ సెక్యూరిటీ యాప్ ను వినియోగించుకోవాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

ఖాతాదారులు తమ ఖాతాలో దాచుకున్న డబ్బుకు భద్రత కల్పించే సేఫ్టీ సెక్యూరిటీ యాప్ ను మాత్రమే వినియోగించుకోవాలని దానివల్ల భద్రత ఉంటుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్యామ్ అన్నారు. బుధవారం పుల్లారెడ్డిపేటలోని జూనియర్ కాలేజీలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోనూ రిజర్వ్ బ్యాంక్ సౌజన్యంతో డిపాజిటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఏ సమావేశంలో కాంగ్రెషన్ అందిపుచ్చుకొని బ్యాంకు లావాదేవీలలో సైబర్ క్రైమ్ ఎక్కువగా అయ్యిందన్నారు. దీని పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్ నేరం జరిగితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ దుర్గన్న మాట్లాడుతూ అభివృద్ధితో పాటు తప్పులు కూడా జరుగుతాయని అందువల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్స్ సంస్థ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరం స్పందించండి : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**
గ్రామాల్లో ప్రజలు విన్నవించే ప్రజాసమస్యలపై అధికారులు సత్వరం స్పందించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం ఎంపిపి రెడ్డమ్మ వెలుగు చంద్ర అధ్యక్షతన జరిగిన మండల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత మండలపరిషత్ సమావేశంలో శాఖల వారీగా అధికారులు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల వివరించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పలు సమస్యలపై మండలమీట్‌లో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా ఎరువుల కొరత, రోడ్లు, మురుగునీటి కాలువలు, పశువైద్యసేవలు, సంక్షేమ పథకాలు అర్హులకు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విన్నవించిన సమస్యలను అధికారులు నోట్ చేసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న సూపర్‌సిక్స్ పథకాలను వేగవంతం చేసి అర్హులైన వారందరికి పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తాజ్‌మస్రూన్, తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి, ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ ప్లాట్లపై న్యాయం చేయండి

### సబ్‌కలెక్టరేట్ వద్ద సీనియర్ సిటిజన్ల ధర్నా




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**
రూరల్ మండలంలోని పోతబోలు గ్రామ పంచాయితీలో సర్వేనెంబర్ 153 నందు 3.54ఎకరాలు సీనియర్ సిటిజన్ లేవుట్లలో భాగ్యనగర్ ప్లాట్లపై న్యాయం చేయాలంటూ సీనియర్ సిటిజన్లు, వారి కుటుంబీకుల సభ్యులు సబ్‌కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బుధవారం ఆ ప్లాట్లకు సంబంధించి బాధితులైన నారాయణస్వామి, వరప్రసాద్, లత, మల్లికార్జునశెట్టి, నిస్సార్, మహబూబ్‌ఖాన్, త్యాగరాజ, రెడ్డప్ప, వెంకటరమణ, రాయల్‌గణిలు మాట్లాడుతూ తాము కొనుగోలు చేసిన ప్లాట్లల్లో వైసిపి నాయకులు గత ప్రభుత్వంలో దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారన్నారు. తాము ప్లాట్లల్లో రాళ్ళు తొలగించి చదును చేశారన్నారు. తాము రిజిష్టర్ చేసుకొన్న ప్లాట్లను ఖబ్జా చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు. 192ప్లాట్లుగా విభజించి భాగ్యనగర్ రియల్‌సిటిగా రిజిష్టర్ అయిన తమ పాట్లను దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారు. ఈ విషయంపై గతంలో అధికారులకు విన్నవించుకొన్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు నిక్కచ్చిగా పరిశీలించి సీనియర్ సిటిజన్లకు న్యాయం చేయాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లాట్లకు సంబంధించిన పలువురు భాదితులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సు బోల్తా

**సిద్ధవటం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**
మండలంలోని భాకరాపేట సిద్ధవటం రహదారి పెద్దవంక కల్వర్టు వద్ద బద్వేల్ నుండి కడపకు వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు అదుపుతప్పి బోల్తా పడింది, విషయం తెలుసుకున్న



పోలీస్ బెటాలియన్ గాయపడిన వ్యక్తులను 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. డ్రైవర్ వెంకట నారాయణ చెప్పిన కథనం మేరకు పెద్దవంక కల్వర్టు సమీపాన కడప నుండి బద్వేలుకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ ఆర్టిసి బస్సు అతి వేగంగా వస్తూ ఉండడం గమనించి కల్వర్టు రహదారిపై బస్సును నిలుపుదల చేయుచుండగా అదుపుతప్పి బస్సు బోల్తా పడిందని తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్, బద్వేల్ కడప ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఎస్సై మహమ్మద్ రఫీ, ఆర్అండ్‌బి ఏఈ రామాంజనేయులు పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ మాధవిలతలు ఘటన స్థలాన్ని చేరకుని పరిశీలించారు. అనంతరం కండెక్టర్ శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

## మహిళల ఆరోగ్యం కోసం కేంద్రం మరో పథకం

**మైదుకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**
వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు వినియోగించుకోవాలన్నారు.



కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం కేంద్రం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య స్టాల్స్, ఐ.సి.డి.ఎస్, ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్‌ను పరిశీలించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తారని, గర్భిణీలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది మరియు ఐసిడిఎస్,సిడిపిఒ మరియు సూపర్‌వైజర్స్, అంగన్వాడివర్కర్స్, తెలుగుదేశం నాయకులు మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, టిడిపి మండల కన్వీనర్ ముద్దం. సుబ్బరాయుడు,బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ మాచునూరు. సుబ్బారాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,సి.కిషోర్ యాదవ్ (ఉప్పుగుంటపల్లి), వనిపెంట కటారి వీరన్న, జాండ్లవరం రమేష్ నాయుడు, చీకిరి వెంకటసుబ్బయ్య, వనిపెంట ఇస్మాయిల్, మాజీ మాధవరాయ దేవస్థానం చైర్మన్ ఆకుల. కృష్ణయ్య, మాదం. రమణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నియామకం

**కాశినాయన సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి నియమించారు. అందులో భాగంగా కాశినాయన మండలం అధ్యక్షునిగా కత్తెర గండ్ల పంచాయతీ చెన్నవరం గ్రామానికి చెందిన పుల్లూరు పెద్ద ఖాజావల్లిలను నియమించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ,కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళ మిస్సింగ్

**ఎర్రగుంట్ల. సెప్టెంబర్ 17. ప్రభాతవార్త:**



మండల పరిధిలోని హనుమ గుత్తి గ్రామానికి చెందిన దుద్దేల శ్యామల ఈ నెల తొమ్మిదవ తేదీ నుంచి కనబడక పోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలు ఎంత వెతికినా కనపడకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం తండ్రి రమణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. మతిస్థిమితం సరిగా లేక, ఆమె మెడ వద్ద కాలిన గాయం ఉంటుందని ఈమెను ఎవరైనా గుర్తిస్తే ఎర్రగుంట్ల పోలీసులకు 9121100530 ఈ మొబైల్ నెంబర్ కు సమాచారము అందించాలని పోలీస్ లు కోరారు.

## విద్యా రంగంలో విద్యా దీపం

**కాశినాయన సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



రెడ్డి కొట్టాల జడ్పీ హైస్కూల్‌లో పరిమళ జ్యోతిని సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతిని రెడ్డికొట్టాల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో నాలుగు సంవత్సరాలు గా ఆమె పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆమె చేసిన వినూత్న కార్యక్రమాలను ప్రశంసించి రెడ్డి కొట్టాల పంచాయతీ సర్పంచ్ గుర్రమ్మ, సర్పంచి కుమారుడు తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులందరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా పరిమళ జ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు మంచి మార్గంలో నడిచే విధంగా చేస్తూ జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పథంలో నడిపే దానికి ముందు ఉంటానని ఇలాంటి అవార్డులు రావడం వల్ల నాకు మరింత బాధ్యత పెంచిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్,ఖదీర్ బాష, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్,బాష,దేవరాజు, సురేష్, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేష్ సర్టిఫికెట్స్ పంపిణీ.

**రాయచోటి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు ప్రవేశం పొందిన విద్యార్థులు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ప్రవేష్ సర్టిఫికెట్స్ పంపిణీ చేసినట్లు జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.జిల్లాలోని 262 పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్కౌట్స్ గైడ్స్ యూనిట్లలో దాదాపు 2,500 మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు చెప్పారు. వీరికి మరొక ఆరు నెలల శిక్షణ అనంతరం మార్చిలో ప్రథమ సోపాన్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహమ్మద్ ఇలియాస్, చంద్రశేఖర్ , గైడ్ కెప్టెన్లు సుజాత, రాజేశ్వరి, డైట్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమం

**తొండూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



మండలంలోని మదూరు గ్రామంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ ( ఆరోగ్య వంతమైన మహిళలు, శక్తి వంతమైన కుటుంబం) కార్యక్రమములో భాగంగా మదూరు గ్రామ ఆరోగ్య కేంద్రం యందు డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం లో మాత, శిశు ఆరోగ్య సేవలు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, కౌమార దశ పిల్లల ఆరోగ్యపరీక్షలు, గురించి చికిత్స ,మరియు అవగాహ కార్యక్రమాలు మరియు అంగన్వాడీ సిబ్బంది పోషకాహార ప్రదర్శన శాల ద్వారా ప్రజలకు ప్రజలకు ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గోపాల్, మండల ప్రాదేశిక సభ్యులు శంకర్, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు శశికళ,ఆరోగ్య కార్యకర్తలు,కేశమ్మ, అశ్విని, నాగేశ్వరమ్మ, మధుర, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**మైదుకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**



మైదుకూరు పట్టణ వనిపెంట రోడ్డు భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నరేంద్ర మోది జన్మదిన సందర్భంగా ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలు యువకులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం ఇవ్వడం జరిగింది. గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సేవలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ కరిముల్లా, డాక్టర్ మోహన్ రాజు, డాక్టర్ దిలీప్ రాజు, ఆనంద రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీ, ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్, మరియు బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు యల్లారెడ్డి,నియోజక వర్గ బీజేపీ ఇంచార్జ్ సుబ్బరాయుడు, రాజమోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, నరసింహులు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ రెడ్డి, బి మఠం బిజెపి మండల అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి, శ్రీధర్ బాబు, లింగమయ్య, హరి,శంకరయ్య పాల్గొన్నారు.

## దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పులివెందుల, సెప్టెంబరు 17, ప్రభాత వార్త:**



స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమములో పాల్గొన్న అధికారులు

దోమ కాటు గురి కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ బాలాజీ అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ అలాగే కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు,దంత పరీక్షలు,చిన్న పిల్లలకుపరీక్షలు,నిర్వహించారు అని డాక్టర్ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, ఉప ఆరోగ్య విద్యాధికారి మల్లయ్య, ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సినియర్ అసిస్టెంట్ నరేష్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదరణ పొందిన వ్యక్తి మోది

**పులివెందుల, సెప్టెంబరు 17, ప్రభాత వార్త:**



ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేత దర్శకుడు నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పులివెందులలో నిర్వహించారు. పులివెందుల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి ఆర్డిఒ చిన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక పారిశ్రామిక శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు పేదలకు దారిద్ర రేఖకు దిగువన ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల సంక్షేమ మే లక్ష్యంగా అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి రైతుల పాలిట ఆపద్భాంధవుడిగా వారికి అనేక ప్రయోజనాలను చేకూర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దాదాపు 40 మంది 40 మంది రక్తదానం చేశారు వారితోపాటు సాయి చైతన్య డిగ్రీ కళాశాలకు చెందిన పది మంది కూడా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు వై నవీన్ ,రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి , యువ మోర్చా జిల్లా కార్యదర్శి వాజ్పేయి ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, భాజపా సీనియర్ నాయకులు గారు ఉపేంద్ర రాజశేఖర్ ,విష్ణు యాదవ్ ,తిరుపాల్రెడ్డి ,అనిల్, జిల్లా కార్యదర్శివిజయలక్ష్మి , తరుణ్ , అజయ్,టోపీ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ట్రైన్‌ను నిలపాలనీ ఎంపీకి వినతిపత్రం

**ముద్దనూరు. సెప్టెంబర్17. ప్రభాతవార్త:**



స్థానిక రైల్వే నిలయంలో గతంలో పలు రకాల ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుతూ ఉండేవని, కోవిడ్ సమయంలో ఆ రైళ్లను నిలపకుండా రైల్వే అధికారులు ఆంక్షలు విధించడంతో ఇప్పటివరకు పలు రైళ్లను ఆపకుండా కొనసాగించడంతో చుట్టుపక్కల పట్టణాలు ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, పలు సమస్యలపై బుధవారం మెంబర్ అఫ్ పార్లమెంట్ వైయస్ అవినాష్ రెడ్డి కి కార్యాలయావరణలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో గతంలో నిలుపుతున్న ప్రతి ట్రైన్ ను నిలపాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి సమస్యను రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో పోషణ మాసోత్సవాలు

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తుదాని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ రూప లక్ష్మీ పేర్కొన్నారు బుధవార దన్నెపాడు సెక్టార్ నందు వడ్డేపల్లి అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గర్భిణీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికే ఆదర్శం

**తంబళ్లపల్లె సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ః**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఆదర్శమని మండల బిజెపి అధ్యక్షుడు దండువారిపల్లి రమణ కొనియాడారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రెండు దశాబ్దాలకు పైగా నరేంద్ర మోడీ ప్రధానిగా దేశానికి చేస్తున్న సేవ అనర్వచనీయమని భవిష్యత్తులో సైతం ఆయన సారథ్యంలో ఎన్ డి ఏ కూటమికి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, సుబ్బయ్య, యుగంధర్, హరినాథ్ రెడ్డి, కొట్టాల మల్లికార్జున, నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు పీర్ల మాబు, రామాంజులు, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి.

**తంబళ్లపల్లె సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ః**



మండలంలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఏపీవో అంజనప్ప ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం క్షేత్ర సహాయకులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఇంకుడు గుంతలు, పండ్లతోటల పెంపకం, మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాల్సిన బాధ్యత మీదేనని వర్షాకాలం కావడంతో ఉపాధి కూలీలకు పని కల్పించాలని సూచించారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, బాలగంగాధర్, భూదేవి, చైత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేయడం తగదు..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



సీపీ బ్రౌన్ గ్రంథాలయం నిర్మాణం అందరికీ సంతోషమేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 21 వ డివిజన్ కార్పొరేటర్ సుజాత, ఇంచార్జీ సుబ్బారాయుడు అన్నారు. దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ యోగివేమన యూనివర్సిటీలోకి సిపి గ్రంథాలయాన్ని కలిపారు. మాజీ సీఎం జగన్ గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. స్థల సేకరణ, భవన నిర్మాణానికి రూ.6.66 కోట్లు మంజూరు చేశారు. మాజీ సీఎం జగన్ వేసిన శిలాఫలకాన్ని దాచిపెట్టారని, అడిగితే సరైన సమాధానం చెప్పలేదన్నారు. బుధవారం కడప సిపి బ్రౌన్ గ్రంథలయం దగ్గర విలేకరులతో వారు మాట్లాడుతూ గ్రంధాలయ నిర్మాణ పనుల కూలీలు ఎక్కడపడితే అక్కడ కాలకృత్యాలు తీర్చుకోని, స్నానాలు చేస్తున్నారు. స్థానిక ప్రజలు, మహిళలు, పిల్లలు పెద్దలు వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిర్మాణ సామాన్లు పక్కన ఉన్న వేరే స్థలంలో అక్రమంగా ఉంచారన్నారు. స్థల యజమాని అడిగితే కేవలం సామాన్లు ఉంచుతామని చెప్పారు. కానీ 40 మంది వరకు కూలీలు ఇక్కడే ఉంటున్నారని తెలిపారు. స్థల యజమాని స్థలాన్ని ఖాళీ చేయమని చెప్పడంతో ఖాళీ చేశారు. వాటిని ఫోటో తీసి, కాంట్రాక్టర్ ను నేను డబ్బులు డిమాండ్ చేశారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడతానని చెప్పారు. ఇటువంటివి మా ఇంట వంట లేవని చెప్పారు. నాపై ఆరోపణలు, అసత్యాలు, దుష్ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేవయాల్సి వస్తుంది హెచ్చరించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఐస్ క్రీమ్ రవి, అర్జున్, బీసీ నాయకులు కళ్యా సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది

**పెద్దమండెం సెప్టెంబర్ 17 ప్రభాత వార్త**



కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం శక్తివంతమై బలమైన పునాదిగా ఎదుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నౌజియా బేగం అన్నారు. బుధవారం మండలంలోని కల్చర్ల అంగన్వాడి కార్యాలయంలో 8వ రాష్ట్ర పోషణ మాసం దినోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెలరోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు ఈ సందర్భంగా స్థూలకాయ నివారణకు చక్కెర నూనె వాడకాన్ని తగ్గించాలన్నారు శిశువు ఆహారపు అలవాట్లను మార్చాలన్నారు బాల్య దశ సంరక్షణ పై పురుషుల భాగస్వామ్యం ప్రోత్సహించడం జరగాలన్నారు. డిజిటల్ ఈకరణ ద్వారా సమగ్ర పోషణ కు బలమైన అడుగు అని పిల్లలకు తల్లిదండ్రులకు గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి ఎం.ఎల్ హెచ్పి కల్పన ఏ డబ్ల్యూ జ్యోతి ఆశాభాను పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు వితరణ

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**
కడప నగరపాలక సంస్థ లో అడిషనల్ కమిషనర్ అటెండర్ గా పనిచేస్తున్న యస్.మణికంఠ మంగళవారం రాత్రి యాక్సిడెంట్ జరిగి బ్లడ్ హ్యామరేజ్ వలన తిరుపతిలో అత్యవసర ప్రథమ చికిత్స పొందుతున్నారని మేనేజర్ యం. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ లు శ్రీరాములు, విశ్వనాథ రెడ్డి, లూకరాజు, జి.వెంకటేశ్వర్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు అందరు కలిసి తమ సహ ఉద్యోగికి మేము నీతో ఉన్నాం అనే విధముగా బుధవారం కడప కార్పొరేషన్ ఆఫీస్ యందు సహాయ సాకారం అందించారు. ఉద్యోగులు, ఎంప్లాయిస్ యూనియన్ తమ వంతుగా లక్ష యాభై వేల రూపాయలు మణికంఠ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగి ప్రమాదానికి గురైన సందర్భంగా ప్రతి ఒక్కరూ, ఉద్యోగులు సకాలంలో స్పందించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలబడడం గొప్ప విషయం అన్నారు. చికిత్స కోసం మరల తమ వంతు సహాయం కోసం ప్రయత్నిస్తామన్నారు.

## చలో మెడికల్ కాలేజీని విజయవంతం చేద్దాం

**పీలేరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న సుంకర చక్రధర్

పేద విద్యార్థులకు వైద్య విద్య మరింత చేరువ కావాలని గత ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టిందని, వాటిని ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చక్రధర్ తెలిపారు. 19న మదనపల్లి ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గత ఐదేళ్లలోనే 8,500 కోట్లతో 17 మెడికల్ కాలేజీల పనులు ప్రారంభించి, అందులో 5 కళాశాలలు ఇప్పటికే పూర్తి చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు 15 ఏళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూడా రాష్ట్రానికి తీసుకురాలేదని, పైగా కేవలం ఏడాదిన్నర కాలంలోనే 2 లక్షల 15 వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన భాగం జిల్లా ఉపాధ్యక్షుడు ద్వారకానాథ్ రెడ్డి విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు లోకనాథం యువజన భాగం నియోజకవర్గం అధ్యక్షుడు దావూద్ పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగేపల్లి వెంకటరమణకు ఘన సన్మానం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ బుధవారం ప్రొద్దుటూరు సగర కులస్తులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సగర నాయకులు స్థానిక ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవిని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, సహకరించిన మంత్ర సవితమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. సగర కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి వున్నారని, ప్రస్తుతం విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో విశేషంగా రాణిస్తున్నా రాజకీయంగా ఆశించిన పురోగతి లేదన్నారు. సగర కులస్తులు రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు, కడప జిల్లా సగర బంధువుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, సగర రాష్ట్ర సాంస్కృతిక ప్రెసిడెంట్ నీలం బాల గంగాధర్ తిలక్, కడప జిల్లా సగర సంగం అధ్యక్షుడు మజ్జారి వీర మోహన్, కోశాధికారి జోదు ప్రసాద్,కడప జిల్లా సగర వైస్ ప్రెసిడెంట్ వరికూటి సుబ్బారాయుడు, సగర ప్రధాన కార్యదర్శి వన్నెంపల్లి వెంకటేష్, ప్రొద్దుటూరు సగర ప్రెసిడెంట్ నశ్యం వెంకట సుబ్బయ్య, చాపాడు మండలం సగర కన్వీనర్ బరకం కృష్ణయ్య, జగతి వెంకటసుబ్బయ్య, జగతి జగన్, బజారి లక్ష్మీ మ్మనారాయణ, మధ్యాహ్నం వెంక టరమణ, పేట రామచంద్రుడు, మూడబోయిన హరి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కలికిరి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కలికిరిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సరీఫా(46) మృతి చెందినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన పి.నూరుమహ్మద్ తన భార్య సరీఫాను స్కూటరులో బ్యాంకు పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మదనపల్లి డిపో ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో మహిళ సరీఫాకు బలమైన రక్తగాయాలయ్యాయి. చికిత్సనిమిత్తం కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతి చెందారు. భర్త నూరు మహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పోషకాహార మాసోత్సవాలు



**కలికిరి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
మండలంలోని పల్లవోలు పంచాయతీ తూర్పుపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రెడ్డి సర్తాజ్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారాలు వాడిన వంటలు తల్లుల వద్దే చేయించి పోటీలు నిర్వహించారు. పరిసరాలలో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, రాగులు, సజ్జలు, జొన్నలు మనం తినే ఆహారంలో చేర్చాలని తల్లులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు అక్కయ్య, రెడ్డమ్మ, ఆశా కార్యకర్త రాణి, మహిళా పోలీస్ నాగలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ స్త్రీలకు వరం

**కె.వి పల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**
మహిళలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ తో చక్కటి అవకాశమని, ప్రతి మహిళా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తలుపుల పి.హెచ్.సి వైద్యాధికారులు శ్రీగిరీష, చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. బుధవారం తలుపుల పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన మహిళతోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమని, ప్రతి ఒక్కరూ అనారోగ్య లక్షణాలను త్వరగా గణించి చికిత్సపొందాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వారు లాంచనంగా ప్రారంభించి. మహిళా ఆరోగ్యం పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయని చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్, జీవన శైలిలో మార్పులపై అవగాహనాసదస్సు, వ్యాధి నిరోధక టీకాలు, ప్రసూతి ప్రయోజనాలపై అవగాహన, ప్రధానమంత్రి ఆరోగ్య భీమా కార్డుల నమోదు, సికెల్ సెల్ పరీక్షలు, వివిధ సమస్యలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాసులు, కృష్ణయ్య, కుసుమ, ఏఎన్.ఎమ్ లు పాముస్నిసా, నాగవేణి, కృష్ణమ్మ, సిహెచ్ఓ చంద్రకళ, కుముద, లావణ్య, సౌజన్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



